


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

బుధవారం 12 నవంబర్ 2025 పేజీలు 06


## తిర్యాణి అడవుల్లో పులి సంచారం కలకలం


2లో



విద్యార్థులు చదువుతో పాటు

## క్రీడలలో రాణించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**లక్షెటిపేట, సూర్య మేజర్ న్యూస్ :** విద్యార్థులు విద్యతో పాటు క్రీడారంగంలో రాణించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల మైదానంలో నిర్వహించిన తెలంగాణ వెనుకబడిన తరగతుల రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ జిల్లాస్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి భాగ్యవతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులతో కలిసి హాజరయ్యారు. ( మిగితా...2లో )

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

## త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్లు, విద్యాశాఖ అధికారులు, గృహ నిర్మాణశాఖ అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు, నర్సరీలలో మొక్కల పెంపకం, ఈనెల 14న పాఠశాలలలో



పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహణ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదల కోసం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధి పొందిన వారు ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసే విధంగా సంబంధిత అధికారులు పర్యవేక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం పూర్తి అయినందున ప్రతి లబ్ధిదారుడు ఇంటి నిర్మాణం ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, మార్కౌట్ చేయబడిన ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించేలా గృహ నిర్మాణ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మిగితా. 2లో

మండలంలోని వివిధ పాఠశాలలను

## సందర్శించిన జిల్లా విద్యాధికారి

**ముధోల్ నవంబర్ 11, సూర్య మేజర్ న్యూస్.**

జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న బాసర మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల లాబ్ది , ప్రాథమిక పాఠశాల దొండాపూర్, ప్రాథమిక పాఠశాల టాక్లిలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ పాఠశాలల్లో విద్యార్థుల, ఉపాధ్యాయుల ఎఫ్ఆర్ ఎస్ హాజరు, విద్యార్థుల తొలిమెట్టు సామర్థ్యాల ప్రగతి, పాఠశాల పరిసరాలు, మధ్యాహ్న భోజనం, విద్యా కేలండర్ అమలు మొదలగు అంశాలను స్వయంగా పరిశీలించి, పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మైసాజీ, జిల్లా విద్యాశాఖ సమన్వయ కర్త లింబాద్రి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.



ఎ.ఐ. విద్యా బోధన ద్వారా విద్యార్థులలో మార్పుకు

## కృషి చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి**

2లో



వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ

## పకడ్బందీగా చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం మోదెల, ఇటిక్యాల, గంపలపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లాలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 150, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 97, డి. సి. ఎం. ఎస్. ఆధ్వర్యంలో 63, మెప్మా ఆధ్వర్యంలో 7 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. ( మిగితా...2లో )

సూర్య
www.suryaa.com
బుధవారం 12 నవంబర్ 2025

## ఎస్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా
# భుక్య గోవింద్ నాయక్

**ఖానాపూర్ టౌన్ నవంబర్ 11 సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న భుక్య గోవింద్ నాయక్ ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైనారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఎన్నికైన ఈయనను సహచర ఉపాధ్యాయులు, పట్టణ ప్రముఖులు, బంధువులు, మిత్రులు అభినందించినారు.

# ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు

**మామడ, నవంబర్ 11, సూర్య మేజర్ న్యూస్**

ఆర్టీసీ బస్సు అంటే తెలియని గిరిజన గ్రామమైన నల్లుర్తి గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటాపూర్ తాండకు డిసిసి అధ్యక్షులు సూచన మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల భాగంగా నిర్మల్ ఆర్టీసీ డిఎం ఈరోజు నిర్మల్



నుండి మామడ పొంగల్ వయానందుర్తి వెంకటాపురం ప్రయాణికుల సౌకర్యార్థం కొరకు ఉచిత బస్సును ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఎక్స్ మార్కెట్ చైర్మన్ ఏనుగు లింగారెడ్డి ఎక్స్ వైస్ ఎంపీపీ పడాల శ్రీనివాస్ మాజీ ఎంపిటిసి మంగు లింగన్న ఏఎంసి డైరెక్టర్ రాచర్ల వెంకటేష్ వి డి సి అధ్యక్షులు సుతారి రవికుమార్ దావత్ జీవన్ రమేష్ మైపాల్ వెంకట్ రాములు ముత్తన్న గ్రామస్తులందరూ ఈ సందర్భంగా మాట్లాడుతూ మా గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించిన డిసిసి అధ్యక్షులుకి కృతజ్ఞతలు తెలుపుతూ యథా విధంగా బస్సును నడపాలని కోరుచున్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో
# వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**బెల్లంపల్లి, నవంబర్ 11, సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి ఏరియా గోలేటి సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున






ఆయన సింగరేణి ఉన్నత పాఠశాలను సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు భోదించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వార్షిక పరీక్షలు మరో నాలుగు నెలల్లో ఉన్నందున విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ సాధన చేయాలన్నారు. భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. భారత విద్యా వ్యవస్థ లో కలాం తీసుకువచ్చిన సంస్కరణలను గుర్తుచేశారు. అనంతరం ఉపాద్యాయులు, విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. గంట పాటు శ్రమ ధానం చేసి గడ్డి, ముళ్ళ పొదలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం కె.రాజమల్లు, డిజిఎం(సివిల్) ఎస్కె మదీనా బాషా, కరస్పాండెంట్ మండల శ్రీనివాస్, ప్రధానోపాద్యయులు రవితేజ, వ్యాయామ ఉపాద్యాయుడు కె. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సాక్షర ఎడిటర్ లింగన్న కుటుంబం
# పరామర్శించిన బలరాం జాదవ్

**నేరడిగొండ, నవంబర్ 11, సూర్య మేజర్ న్యూస్**

సాక్షర దినపత్రిక ఎడిటర్ ఏలుగు లింగన్న ఏలుగు ఇస్తారు యువకుడు ఏలుగు ప్రేమేందర్ తండ్రి చనిపోయారని తెలుసుకున్న రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ స్వగ్రామం తలమడుగు కు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బలరాం జాదవ్ తో పాటు మిత్రులు స్వామి ధనుంజయ్ తదితరులు ఉన్నారు.





# అందెశ్రీ మృతి తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు

## –టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :** అందెశ్రీ మృతి తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు.అందెశ్రీ మృతిపై మంగళవారం ఉట్నూర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమంలో పలువురు కళాకారులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ..తెలంగాణ సమాజానికి, సాహితీ లోకానికి అందెశ్రీ హఠాన్మరణం ఎప్పటికీ పూడ్చలేని లోటని పేర్కొన్నారు.మలిదశ ఉద్యమ కెరటమై, రాష్ట్ర సాధన ఆకాంక్షను కోట్లాది ప్రజల గుండెల్లో బలంగా నిలిపిన చారిత్రక గీతాన్ని అందించిన మహనీయుడు అందెశ్రీ అని కొనియాడారు. ఆయన కలం నుంచి జాలువారిన ప్రతి పదం, తెలంగాణ చరిత్రకు నిలువెత్తు సాక్ష్యమని తెలిపారు. ఆయన సాహితీ సంపద, ముఖ్యంగా జయ జయహే తెలంగాణ గీతం ఉన్నంత వరకు అందెశ్రీ మన గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోతారని కొనియాడారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ,



వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జాదవ్ సునీల్, కాంగ్రెస్ నాయకులు పంద్రం శేక్కు, పద్మ శ్రీ కనక రాజు గుస్సాడి అసోసియేషన్ అధ్యక్షులు కనక సుదర్శన్,కళాకారులు సోయం రమేష్,ఆత్రం దేవుషా,పంద్ర శేకు,సీడాం భీము,జుగ్నాక సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేంద్రియానాం నయనం ప్రధానం
# ఉచితంగా కంటి పరీక్షలు చేపిస్తున్న డాక్టర్ కొత్తపల్లి

**కాగజ్నగర్, నవంబర్ 12, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో ని కిమ్స్ మల్టిస్పెషలిటీ ఆసుపత్రిలో డా, కొత్తపల్లి వెంకట లక్ష్మీ-చంద్రయ్య మెమోరియల్ సర్విస్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ డాక్టర్





కొత్తపల్లి అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్షలకు 29 మంది హాజరుకాగా వారిలో 12మందికి శస్త్రచికిత్స అవసరమని డాక్టర్లు నిర్ధారించారు. ఈ సందర్భంగా డా. కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కంటి పరీక్షలకు వచ్చిన వృద్దులను అధైర్య పడవద్దని లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్ లు చేపిస్తామని ఈ ఉచిత కంటి శిబిరం ప్రతి మంగళవారం నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని ప్రజలందరు సద్వినియోగ పర్చుకోగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్తమలజిస్ట్ శ్రీనాథ్, ఐ క్యాంప్ ఇన్చార్జి గోపి పాల్గొన్నారు.

# లోకాదలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**నెన్నెల నవంబర్ 11 సూర్య మేజర్ న్యూస్**

లోకాదలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హనోక్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రజలను కోరారు. ఈనెల నవంబర్ 15వ తేదీ శనివారం రోజున బెల్లంపల్లి లోకాదాలత్ నిర్వహించబడుచున్నదని మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ వివాదాలను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి



చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గని సూచించారు. క్షమాగుణం దైవగుణం అనే నినాదంతో లోకాదాలత్‌ల ద్వారా కేసులు త్వరితగతిన తక్కువ ఖర్చుతో ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించబడతాయన్నారు. ప్రజలందరూ న్యాయపరమైన వివాదాలను దీర్ఘకాలం నడిపించకుండ లోకాదాలత్ ద్వారా సత్వర పరిష్కారం పొందుటకు ముందుకు రావాలని పోలీసు శాఖ తరపున విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**లక్షెట్టిపేట, నవంబర్ 11, సూర్య మేజర్ న్యూస్ :**

విద్యార్థులు విద్యతో పాటు క్రీడారంగంలో రాణించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల మైదానంలో నిర్వహించిన తెలంగాణ వెనుకబడిన తరగతుల రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ జిల్లాస్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి భాగ్యవతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడా




రంగంలో రాణిస్తూ సామాజిక దృక్పథం కలిగి ఉండాలని తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని కలిగిస్తాయని, స్నేహభావం పెంపొందుతుందని, నాయకత్వ లక్షణా లు అలవడతాయని తెలిపారు. క్రీడలతో చదువులో ఏకాగ్రత పెరుగు తుందని, ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందిస్తుందని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మధ్యాహ్నం భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తుం దని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు.




2025-26 మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడంతో విద్యార్థులు పోటీలలో పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారని అభినందించారు. ఈ పోటీలలో జిల్లాలోని గుడిపేట బాలుర జట్టు మొదటి బహుమతి, నిర్మల్ జిల్లా బాలుర జట్టు ద్వితీయ బహుమతి గెలుపొందారని తెలిపారు. విద్యార్థులు చదువులో సైతం ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో జాతీయ విద్యా దినోత్సవం
# భారత తొలి విద్యాశాఖ మంత్రి
## మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 11, సూర్య మేజర్ న్యూస్**

కలెక్టరేట్‌లోని భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష



అభినవ్, అధికారులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ప్రతి సంవత్సరం జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన విశిష్ట పాత్రను స్మరించు కుంటూ, స్వాతంత్రం అనంతరం భారత తొలి విద్యాశాఖ మంత్రిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీ యమని అన్నారు. విద్యారంగ అభివృద్ధికి నిరంతరం శ్రమించి, అనేక సంస్కరణలను తీసుకువచ్చారని పేర్కొన్నా రు. మైనారిటీల విద్యా అభివృద్ధి, మహిళా విద్యా ప్రోత్సాహానికి ఆయన చూపిన కృషి ఎంతో విలువైనదని తెలిపారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ వంటి మహనీయుల జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, యువత ఆయన ఆలోచన లను, విలువలను అనుసరించి ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, మైనార్టీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, మైనార్టీ సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# కబ్జా కోరల్లో ప్రభుత్వ భూములు

**- బెల్లంపల్లి 85 డీప్ మొదలుకొని 65 డీప్ వరకు ప్రభుత్వ భూములను అక్రమిస్తున్న భూ కబ్జాదారులు.**










**బెల్లంపల్లి, నవంబర్ 11, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణం 85 డీప్ మొదలుకొని 65 డీప్ వరకు ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ భూకబ్జాదారుల కబ్జా పెడుతున్నారు. ఇది జగమెరిగిన సత్యం అరికట్టాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం గమన హారం, చిన్న చిన్న రూములు కట్టి మరి మున్సిపల్ కార్యాలయం నుండి ఇంటి నంబర్లు కూడా తెచ్చి అమ్ముకుంటున్నారు. ఇలాంటి సంఘటనలు బెల్లంపల్లిలో కోకొల్లలుగా కొనసాగుతున్నాయి, నామమాత్రంగా సింగరేణి ఎస్ అండ్ పిసి అరకోరగా కట్టిన వాటిని తొలగించినట్లు నటిస్తున్నారు తప్ప నివారించడానికి వారు తీసుకునే చర్యలు శూన్యం. భూకబ్ద చేసిన వారిపై ఎలాంటి చట్టరీత్యా చర్యలు తీసుకోవడం లేదు. దీని ద్వారా భూ కబ్జాలు మూడు పూలు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నాయి.పరోక్షంగా సింగరేణి ఎస్.& పిసి, రెవెన్యూ మరియు సంబంధిత పలుకుబడి ఉన్న రాజకీయ నాయకులు కుమ్మక్కై కబ్జాల పర్వం నడిపిస్తున్నారు. అద్దె ఒక పేదవాడు మామూలు ఇల్లు కట్టుకుంటే ఆగమేఘాల మీద ఎస్ అండ్ పిసి వచ్చి తొలగిస్తూ తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. మొన్న 85 డీప్ నిన్న 65 డీప్ ఇలాంటి సంఘటనలు కొనసాగుతున్నాయి. 65 డీప్ నందు గత కాంగ్రెస్ సహాయంలో దరిదాపు 50 పైచిలుకు ఇందిరమ్మ గృహాలు నిర్మించడం జరిగినది. చివరి బిల్లులు రాక ఆ ఇందిరమ్మ గృహాలలో ఉండుటకు అనుమతి ఇవ్వనందున ఇప్పటివరకు 50 ఇందిరమ్మ గృహాలు అలాగే ఉండిపోయినవి. వీటి ముందు కొంతమంది భూ కబ్జాదారుల కన్ను పడి ఏకంగా హద్దులు నిర్మించుకొని పోల్స్ వేసినారు. ఇలాంటి ప్రభుత్వ భూమి అక్రమునకు గురి అయితే పట్టించుకోవాల్సిన అధికారులు చోద్యం చూ స్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు 85 డీప్ నందు మరియు 65 డీప్ నందు పర్యవేక్షించి అక్రమించిన వారిపై చట్టపర్యం అయినా చర్యలు గైకొంటే బాగుంటుందని తెలియజేస్తున్నాము లేని పక్షంలో సింగరేణి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు కోసం ఆ స్థలాన్ని పంచుతామని హెచ్చరిస్తున్నాము దీనికి పూర్తి బాధ్యత సంబంధిత అధికారులు బాధ్యత వహించవలసి ఉంటుందని, హెచ్చరిస్తున్నామని టీ. మనీ రామ్ సింగ్ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు, ఎండి. చాంద్ పాషా ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు అంబాల మహేందర్, సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

---

తెలంగాణ రాష్ట్ర మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో

## మొక్కజొన్న, సోయా కొనుగోలు

**- ప్రజమిత్ర దాల్ మిల్ వద్ద కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఉట్నూర్ మండలం షాంపూర్ లోని ప్రజమిత్ర దాల్ మిల్ వద్ద మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్న , మరియు సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ముందుగా టెంకాయ కొట్టి , రిబ్బన్ కత్తిరించారు , వాటి నాణ్యత తేమ శాతాన్ని పరిశీలించారు. తదనంతరం రైతులతో మాట్లాడుతూ ప్రతి గింజను , అన్ని రకాల పంటను రైతుల నుండి మద్దతు ధరకు ప్రజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందనీ ఆయన అన్నారు . రైతులందరూ దళారులను నమ్మి మోసపోవద్దన్నారు . ఈ కార్యక్రమంలో రైతులు , అధికారులు , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ప్రమాదం చేసి మహిళ మరణానికి కారణం అయిన వ్యక్తి అరెస్టు ...బోథ్ సీఐ గురు స్వామి

**ఇచ్చోడ (బజార్ హత్నూర్)సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా బోథ్ పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలోని బజార్హత్నూర్ గ్రామ శివారులో ఆదివారం రోజున జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ ఒకరు దుర్మరణం చెందిన ఘటనలో పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించినట్లు బోథ్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గురు స్వామి తెలిపారు. బజార్హత్నూర్ గ్రామానికి చెందిన చేవుల రత్నమాల (48 ) తన కుమారుడు చేవుల లక్ష్మణ్ (22 ) తో కలిసి వ్యవసాయ పనులు ముగించుకొని ఎద్దుల బండిపై గ్రామానికి వెళ్తుండగా, అదే సమయంలో నిందితుడు లితరడపు ప్రదీప్ కుమార్‌లి , తన వాహనం కారు నంబర్ 23%దీ౧5470+% ను మద్యం మత్తులో అత్యంత నిర్లక్ష్యంగా, వేగంగా నడుపుతూ, బజార్హత్నూర్ గ్రామ శివారులో ఎద్దుల బండిని ఢీ కొట్టాడు.ఈ ప్రమాదంలో బాధితురాలు చేవుల రత్నమాల గాయాలతో అక్కడికక్కడే మరణించగా, కుమారుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. దర్యాప్తు ద్వారా నిందితుడు మద్యం సేవించి వాహనాన్ని నిర్లక్ష్యంగా నడిపినట్లు నిర్ధారణ కావడంతో, బోథ్ పోలీసు సీఐ గురు స్వామి పర్యవేక్షణలో పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని చట్టపరమైన చర్యలు ప్రారంభించారు.పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ వాహనం నడిపే ముందు మద్యం సేవించడం తప్పించుకోవాలని, అలాంటి నిర్లక్ష్య చర్యలు ప్రాణాంతకమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బోథ్ ఎస్ఐ సాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధుల సంక్షేమానికి

## ప్రత్యేక చర్యలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,నవంబర్ 11,సూర్య మేజర్ న్యూస్ :**

వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, వయోవృద్ధులతో కలిసి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం- 2025 సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో "వయోవృద్ధులు ప్రపంచ కార్యచరణను నడిపించే మార్గదర్శకులు: మన ఆంక్షలు, మన శ్రేయస్సు, మన హక్కులు" నినాదంతో వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 12వ తేదీన వారోత్సవాల ప్రారంభం, 13న ఆటపాటలు, వినోద కార్యక్రమాలు, 14న ఉచిత ఆరోగ్య శిబిరాలు, 15న వయోవృద్ధుల హక్కులపై అవగాహన ర్యాలీ, 17న జిల్లాస్థాయిలో వృద్ధుల చట్టాలు, ఆరోగ్యం, చురుకైన వృద్ధాప్యం పై అవగాహన కార్యక్రమం, 18న గ్రామస్థాయిలో సర్పంచ్, ఇతర ప్రతినిధుల అవగాహన కార్యక్రమాలు, 19న రాష్ట్ర, జిల్లా స్థాయిలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వృద్ధులు తమ పోషణ, ఇతర ఫిర్యాదుల కొరకు ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ 14567 నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలో తలపెట్టిన వారోత్సవాలను అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వృద్ధులు పాల్గొన్నారు.

## నష్టపరిహారం

**త్వరగా అందేలా చూడండి**



**బోథ్ ,నవంబర్11,సూర్య మేజర్ న్యూస్ :**

వన్యప్రాణుల కారణంగా పంట నష్టపోయిన బాధిత రైతులకు తక్షణమే ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా చూడాలని బోథ్ నేచర్ కన్జర్వేషన్ వెల్ఫేర్ సొసైటీ సంబంధిత శాఖల అధికారులకు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు షేక్ అలీ మాట్లాడుతూ వన్యప్రాణుల దాడులలో పంట నష్టపోయిన బాధిత రైతులు నష్ట పరిహారం కోసం దరఖాస్తు చేసుకున్న వెంటనే అటవీ, రెవెన్యూ , వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి బాధిత రైతులకు నష్టపరిహారం త్వరగా అందేలా చూడాలని అన్నారు. కొన్నిసార్లు శాఖల మధ్య సమన్వయం లేక నష్ట పరిహారం కోసం బాధిత రైతులు రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. ధరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే పరిహారం అందించాలని అన్నారు.వినతిపత్రాన్ని అందించిన వారిలో సొసైటీ ఉపాధ్యక్షుడు దాసరి పురుషోత్తం, కోశాధికారి వెండి పృథ్వి, సభ్యులు అబ్దుల్ రావుఫ్, రమణ గౌడ్, బిక్క లక్ష్మణ్‌లు తదితరుల కలరు.

సూర్య
www.suryaa.com



## బెల్లంపల్లి పట్టణంలో వన్ టౌన్ పోలీసుల తనిఖీలు

**బెల్లంపల్లి, నవంబర్ 11, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలో వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని కాంటా




ఏరియా, కొత్త బస్టాండ్ ఏరియా, హనుమాన్ స్టాచ్ వద్ద వాహనాలను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఢిల్లీలో బాంబు పేలుళ్ల నేపథ్యంలో ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.

## రాజీ మార్గమే రాజమార్గం - క్షమాగుణం దైవగుణం - లోకాదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి.

**బెల్లంపల్లి, నవంబర్ 11, సూర్య మేజర్ న్యూస్:**



బెల్లంపల్లిలో ఈ నెల 15వ తేదీ శనివారం లోకాదాలత్ నిర్వహించబడుతుందని బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ సిహెచ్. హనోక్ ఒక ప్రకటనలో తెలియజేస్తూ మాట్లాడారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ వివాదాలను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని రాజీ మార్గమే రాజమార్గం – క్షమాగుణం దైవగుణం అనే నినాదంతో, లోకాదాలత్‌ల ద్వారా కేసులు త్వరితగతిన, తక్కువ ఖర్చుతో, ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించబడతాయని, ప్రజలందరూ న్యాయపరమైన వివాదాలను దీర్ఘకాలం నడిపించకుండ, లోకాదాలత్ ద్వారా సత్వర పరిష్కారం పొందుటకు ముందుకు రావాలని సీఐ హనోక్ అన్నారు.

## గురుకుల పాఠశాల విద్యార్థి అదృశ్యం

**ఇచ్చోడ, సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో గల గిరిజన గురుకుల పాఠశాల చెందిన ఒక విద్యార్థి అదృశ్యమయ్యారు. వివరాలు ఇలా ఉన్నాయి.విద్యార్థి హాస్టల్ కనబడక పోగా సమాచారం గోప్యంగా ఉంచి, రెండు రోజుల తరువాత ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.నార్ను ర్ మండలంలోని మాహగావ్ గ్రామానికి చెందిన జాదవ్ అనికేత్ పదవ తరగతి చదువుతున్నారు. ఈ నెల 6వ తేదీన మధ్యానం నుండి కనపడడం లేదు.రెండు రోజుల తరువాత ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. విద్యార్థి అదృశ్యం కావడం పట్ల కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

## యోగ మన జీవన విధానంలో భాగం

**బెల్లంపల్లి, నవంబర్ 11, సూర్య మేజర్ న్యూస్:**

యోగ భారతీయుల జీవన విధానంలో భాగమని యోగ తెరపిస్ట్ షణ్ముఖ శివ శర్మ అన్నారు. మంగళవారం రోజున గోలేటి జనరల్ మేనేజర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో అధికారులు, ఉద్యోగులకు యోగ, ప్రాణాయామం, ఆహార నియమాలపై అవగాహన కల్పించారు. యోగాసన చిట్కాలను చూపించారు. ఆరోగ్యాన్ని మించిన సంపద లేదని నిత్యం అరగంట పాటు యోగ సాధన నూరేళ్ళ ఆరోగ్య జీవనానికి మూలం అవుతుందన్నారు. జనరల్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు ఆహార అలవాట్లు, జీవన విధానంలో కొద్ది పాటి మార్పులు చేసులోని ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకుడు మారం శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్ కృష్ణ మూర్తి, ఎస్ఓ టు జీఎం రాజమల్లు, పర్సనల్ హెచ్ ఓడి శ్రీనివాస్ అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చయిత అందెశ్రీ మృతి పట్ల విద్యార్థుల నివాళులు

**జన్నారం, నవంబర్ 11, సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర ఉద్యమకర్త, తెలంగాణ రచయిత, జయ జయహే తెలంగాణ రచయిత అందెశ్రీ మృతి పట్ల మంగళవారం జన్నారం మండల కేంద్రంలో గల రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాల విద్యార్థులు అర్పించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలను వేశారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్యత కోసం జయ జయహే తెలంగాణ గేయం అందెశ్రీ రాశారని, అది గొప్ప విషయమని అన్నారు. అందెశ్రీ మృతి తెలంగాణకు తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర విద్యా సంస్థల కరస్పాండెంట్ ఎర్ర సంపత్, కళాశాల డీన్ హేమలత షిండే, ప్రిన్సిపల్ లక్ష్మణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రమాద బాధిత కుటుంబానికి భీమా

## చెక్కు అందజేత

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,నవంబర్ 11, సూర్య మేజర్ న్యూస్ :**

ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా ప్రమాద భీమా పథకంలో ప్రీమియం చెల్లించిన లబ్ధిదారుడి కుటుంబానికి 10 లక్షల రూపాయల ప్రమాద భీమా చెక్కు అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, పోస్టల్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ శ్రీనివాస్ లతో




కలిసి ప్రమాద బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ఖాతాదారుడు అందె విజయ్ ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్‌లో 520 రూపాయలు ప్రమాద బీమా పాలసీ తీసుకున్నారని, ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారని తెలిపారు. తపాలా కార్యాలయం, టాటా గ్రూప్ ఆక్సిడెంటల్ గార్డ్ క్లెయిమ్ సెటిల్ కాగా బాధిత కుటుంబానికి ప్రమాద భీమా చెక్కు అందజేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఈ పథకంలో 20 వేల మంది పాలసీ తీసుకున్నారని, ప్రజలు పోస్టల్ లో ప్రమాద భీమా, పి.ఎం.జె.జె.బి.వై., సుకన్య ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ పోస్ట్ మాస్టర్ పి వి ఎస్ ఎన్ కుమారి, ఐ.టి.ఐ. ప్రిన్సిపాల్ వై.రమేష్. పోస్టల్ మేనేజర్ సాగర్, సిబ్బంది పాల్గొన్నారు.

### అవకాశాలను అందిపుచ్చుకొని

## ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

### - జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ మధిరె అశోక్

**ఆసిఫాబాద్ ప్రతినిధ,నవంబర్ 11, 2సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని




ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ మధిరె అశోక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల జిల్లా పరిశ్రమల కేంద్రంలో ఔత్సాయిక పారిశ్రామికవేత్తలకు ఆర్.ఎ.ఎం.పి. పథకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అందిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని తెలిపారు. వీధి వ్యాపారుల కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేయబడుతున్న ప్రధానమంత్రి స్వనిధి పథకంపై అవగాహన కల్పించారు. ఆర్.ఎ.ఎం.పి. పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం యువతకు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి అవకాశాలను కల్పిస్తుందని, పథకం నిబంధనల ప్రకారం పరిశ్రమలను స్థాపించి అభివృద్ధి చెందాలని తెలిపారు. ప్రధానమంత్రి స్వయం ఉపాధి పథకం, విశ్వకర్మ, పి ఎం ఎఫ్ ఎం ఈ, టి – ఫ్రైడ్, టి –ఐడియా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, మెప్మా అధికారి మోతిరామ్, ఈ డి సి మేనేజర్ నిఖిల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కల్పించిన భరోసా టీం

**వాంకిడి, నవంబర్ 11,సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు భరోసా టీం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఆసిఫాబాద్ ఎఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్ పర్యవేక్షణలో వాంకిడి మండలంలోని బంబారా బాలుర ఆశ్రమ పాఠశాల, వాంకిడి గ్రామంలోని కస్తూరిబా బాలికల పాఠశాల, బాలికల ఆశ్రమ పాఠశాలల్లో అవగాహన సదస్సులు చేపట్టారు.భరోసా ఇన్‌చార్జ్ మహిళా ఎస్ఐ తిరుమల మాట్లాడుతూ భరోసా సెంటర్ ద్వారా బాధితులకు లభించే సేవల వివరాలను తెలియజేశారు. లీగల్ కౌన్సిలర్ బాలికలకు సేఫ్ టచ్ – అన్‌సేఫ్ టచ్, పోక్సో చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా భరోసా నెంబర్ 8712670561 ద్వారా సహాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, భరోసా టీం సిబ్బంది పాల్గొన్నారు.




## మైనారిటీ పాఠశాలలో విద్యా దినోత్సవ వేడుకలు

**ఖానాపూర్ , సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్‌లోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో దేశ తొలి విద్యామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్, మైనారిటీ దినోత్సవం మరియు విద్య దినోత్సవాన్నీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా చిత్ర పటానికి పులా మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. పలు అంశాలపై రాణించిన విద్యార్థులకు అతిథిలు బహుమతులు అందించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ మౌలానా కలాం ఆశయ లను సూచనలు ప్రతి ఒక్క ఉపాధ్యాయులు విద్యార్థులు పాటించాలని, విద్య యొక్క గొప్ప తనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదీ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ షబ్బీర్ పాషా, జమ మస్జిద్ అధ్యక్షులు జహీర్ అహ్మద్,కాంగ్రెస్ పార్టీ పట్టన అధ్యక్షుడు షౌకత్ పాషా ముషీర్,బానోవాత్ గోవింద్, రహిల్,జహీర్ భాయ్, కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపల్ అహ్మద్ , విద్యార్థుల తల్లిదండ్రులు , తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి

**కడెం,నవంబర్ 11, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని ఎలగడప ఎంపీపీఎస్ పాఠశాలలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మొహమ్మద్ సలీం ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధులు భారత ప్రభుత్వ తొలి విద్య శాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు చాక్లెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక పాఠశాల హెచ్ఎం కూచనపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు సనాకౌసర్ , కావ్య , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అబ్దుల్ రహీం, స్థానిక మాజీ ఎంపీటీసీ నర్సింగ్ రమేష్, నాయకులు మల్లేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిని రచయిత అందె శ్రీ కి ఘన నివాళి

**బెల్లంపల్లి, నవంబర్ 11, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక తిలక్ స్టేడియం నుండి కాంటా చౌరస్తా ఏరియా వరకు తెలంగాణ జానపద కళాకారుల సంఘం మరియు ప్రజా సంఘాలు, మేధావులు,రచయితలు తదితరుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత డాక్టర్ అందె శ్రీ కి క్రొవ్వత్తులతో ర్యాలీ నిర్వహించి కళాకారుల ఆటపాటలతో నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమాండ్ల మధుకర్, బెల్లంపల్లి పట్టణ అధ్యకుడు జంజీరాల దినేష్ కుమార్, బెల్లంపల్లి కళాకారులు సీనియర్ కళాకారులు బొంకూరి రామచందర్, మిట్టపల్లి మల్లేష్, తోటపల్లి రాజేష్, జంగిలి బాలకృష్ణ, ఎండి జానీ బాయ్, మినుముల రాయమల్లు, తెలంగాణ ఉద్యమకారులు రమాదేవి రచయిత, తెలంగాణ ఉద్యమకారులు బంక రమేష్, పోలు శ్రీనివాస్, ఏల్తూరి శంకర్ డోలి సుకుమార్, గొడిసెల శ్రీహరి పూలే పెరియార్ ఆలోచనా వేదిక అధ్యక్షుడు, రవి ఉపాధ్యక్షుడు, మిట్టపల్లి ప్రవీణ్, భరత్ రుషి, మిట్టపల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపిక

**మందమర్రి, నవంబర్ 11, సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గల హెవెన్ ఆఫ్ హోప్ హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ కార్లిన్ విగ్, ఔట్రీచ్ మ్యాప్ డైరెక్టర్ పాల్ విగ్ లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలుర విభాగం నుండి అండర్ 17 ఇయర్స్ సాహస నోహా విగ్, మహేష్, గిరిధర్, రంజిత్ లు అలాగే బాలికల విభాగం నుండి రిషిత, అలక్షిత, రత్నకుమారి, వైష్ణవి రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ నెల 14 నుండి 16 తారీకు వరకు నల్గొండ జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీల్లో వీరు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమలోని నైపుణ్యాన్ని ప్రదర్శించేలా విద్యార్థులకు మెలకువలు నేర్పుతూ, క్రీడల్లో రాణించడానికి కారణమైన పీఈటి గాలి పెల్లి సురేందర్ ను ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

సూర్య www.suryaa.com
బుధవారం 12 నవంబర్ 2025

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదిన వేడుకలు

**నేరడిగొండ నవంబర్ 11 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జాతీయ విద్య దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపల్ శబనతరన్నమ్ మాట్లాడారు.




మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ దేశానికి చేసిన సేవను ఆమె గుర్తు కొనియాడారు. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ భారత దేశపు మొదటి విద్యామంత్రిగాను, ఈ కాలంలో యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ ను ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. ఈయన ఏఐ సిటీఈ లో ముఖ్యపాత్ర పోషించారలని, భారతదేశంలో ఉచిత విద్యను ప్రవేశపెట్టారని, మహిళ విద్య సాంకేతిక విద్యను ప్రోత్సహించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుల బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వక్తృత్వ, వ్యాసరచన క్విజ్ పోటీలు

**కాగజ్నగర్,నవంబర్ 11, సూర్య మేజర్ న్యూస్:**

టీ-స్యాట్ మరియు తెలంగాణ గెజిటెడ్ హెచ్ఎం అసోసియేషన్ సంయుక్తంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా స్థాయి వ్యాసరచన క్విజ్ వక్తృత్వ పోటీలను కాగజ్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల(పాత) లో మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా గెజిటెడ్ హెచ్ఎం



అసోసియేషన్ అధ్యక్షులు అబ్దు ల్ లతీఫ్ స్థానిక మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ జిల్లా ఎఫ్ ఏ ఓ దేవాజి మరియు జిల్లా డి సి ఈ బి సెక్రటరీ హనుమంతు అధ్యక్షతన జిల్లాలోని ప్రతి మండలం నుంచి విజేతలుగా నిలిచిన 45 మంది విద్యార్థులను రాష్ట్రస్థాయిలో హైదరాబాద్ లో టీ-శాట్ వారు ప్రత్యక్ష ప్రసారం గా నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిర్పూర్-టీ మండల విద్యాధికారి




వేణుగోపాలరావు, కౌటాల మండల విద్యాధికారి హనుమంతు, చింతల మానేపల్లి మండల విద్యాధికారి జయరాజు కాగజ్నగర్ పట్టణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రవీందర్, వెంకటరాజయ్య, రామచంద్ర రెడ్డి వివిధ మండలాలను వచ్చిన గైడ్ టీచర్లు పాల్గొనడం జరిగింది. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు మెమొంటో, బహుమతు లు ప్రధానం చేయడం జరిగింది. మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ మాట్లాడుతూ మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని విద్యార్థులకు సూచించడం జరిగింది.

## నూతనంగా బాసర లో ప్రారంభించబోయే కేంద్రీయ విద్యాలయం పరిసరాలను పరిశీలించిన - ఉప కమిషనర్ మంజునాథ్

**బాసర నవంబర్ 11, సూర్య మేజర్ న్యూస్**

కేంద్రీయ విద్యాలయ సమితి ఉప కమిషనర్ మంజునాథ్ బాసర లో ప్రారంభించే కేంద్రీయ విద్యాలయం పరిసరాలను, తరగతి గదులను, వసతులను ను తనిఖీ చేసారు. సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో



జిల్లా విద్యా శాఖాధికారి దర్శనం భోజన్న, బాసర జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గం సభ్యుడు, తహశీల్దార్ పవన్ చంద్ర, మండల విద్యాధికారి మైసాజీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలను బలోపేతం కోసమే "కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్"

## రామకృష్ణాపూర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం ప్రజలతో మమేకమవుతున్న పోలీసులు -మద్యం, గుడుంబా పట్టివేత

**రామకృష్ణాపూర్, నవంబర్ 11, సూర్య మేజర్ న్యూస్**

ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని శాంతి భద్రతలను బలోపేతం చేయడమే లక్ష్యంగా రామగుండం కమిషనరేట్ పరిధిలోని రామకృష్ణాపూర్ పోలీసులు సోమవారం "కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్" నిర్వహించారు. ఈ కార్యక్రమం అల్లూరి సీతారామరాజు నగర్‌లో జరిగింది. ముఖ్య అతిథిగా మంచిర్యాల డీసీపీ భాస్కర్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజల



సహకారంతోనే నేరాల నిర్మూలన సాధ్యమని తెలిపారు. పోలీసుల పర్యవేక్షణలో జరిగిన తనిఖీల్లో పత్రాలు లేని 31 వాహనాలు పట్టుకొని జరిమానాలు విధించామని, అలాగే బెల్ట్ షాపులు, గుడుంబా తయారీ కేంద్రాలపై దాడులు చేసి మద్యం, గుడుంబా స్వాధీనం చేసుకొని సంబంధితులపై కేసులు నమోదు చేశామని వెల్లడించారు. తమ పరిసర ప్రాంతాల్లో చట్టవ్యతిరేక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు గమనించిన వెంటనే డయల్ 100 ద్వారా సమాచారం ఇవ్వాలని ప్రజలకు డీసీపీ సూచించారు. ఏసీపీ రవి కుమార్ మాట్లాడుతూ.. పోలీసులు ప్రజారక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించి సమాజ శాంతిని కాపాడాలని కోరారు. స్థానికులు మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహిస్తే తమ ప్రాంతంలో నేరాలు తగ్గే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డీసీపీ భాస్కర్‌తో పాటు బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్సై జి రాజశేఖర్, అలాగే మందమర్రి సర్కిల్ పరిధిలోని ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## రాజీమార్గమే రాజమార్గం - నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్ -మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి విజ్ఞప్తి

**రామకృష్ణాపూర్, నవంబర్ 11, సూర్య మేజర్ న్యూస్**

వివాదాలను పరిష్కరించుకోవడంలో రాజీ మార్గమే ఉత్తమమైనది అని మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. న్యాయం కోసం కాలం, ధనం వృథా చేసుకోవడం కంటే, పరస్పర సయోధ్యతో రాజీ కుదుర్చుకోవడం ద్వారా వేగవంతమైన న్యాయం పొందవచ్చని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో, ఈ నెల 15వ తేదీన నిర్వహించబోయే ప్రత్యేక



లోక్ అదాలత్లో ప్రజలు చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. మందమర్రి సర్కిల్ పరిధిలోని మందమర్రి, రామకృష్ణాపూర్, కాశీపేట, దేవపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, "లోక్ అదాలత్ అనేది కేసుల పరిష్కారానికి అద్భుత వేదిక. చిన్న చిన్న కేసులు, కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాలు, చెక్ బౌన్స్, చిన్నపాటి సివిల్ తగాదాలు వంటి అంశాలను ఇరుపక్షాల రాజీతో త్వరగా పరిష్కరించుకోవచ్చు. దీని ద్వారా కోర్టుల చుట్టూ తిరుగుతున్న సమయం, ఖర్చు ఆదా అవ్వడంతో పాటు పరస్పర సంబంధాలు మెరుగుపడతాయి," అని వివరించారు. ప్రజలందరూ ఈ లోక్ అదాలత్‌లో పాల్గొని, తమ కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకొని, వేగవంతమైన న్యాయం పొందాలని ఆయన పత్రికా ప్రకటన ద్వారా ఆయన పేర్కొన్నారు.

## ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరం కృషి చెయ్యాలి -ఏరియా జీఎం రాధాకృష్ణ

**మందమర్రి, నవంబర్ 11, సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే తన కుటుంబం కూడా బాగుంటుందని, కుటుంబం బాగున్నప్పుడే సమాజం బాగుంటుందని తద్వారా, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరం కృషి చేసిన వారం అవుతామని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ అన్నారు. ఏరియాలోని సీఈఆర్ క్లబ్ లో మంగళవారం నిర్వహించిన మిషన్ హెల్తి సింగరేణి, ప్రాచీన యోగ దినచర్య, 15 సంవత్సరాల శాస్త్రీయ పరిశోధన అవగాహన




కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఆహారపు అలవాట్లను మార్చుకోవాలని, మంచి ఆహారపు అలవాట్లు నేర్చుకోవడం నేటి యువతపై ఆధారపడి ఉందన్నారు. శారీరక శ్రమ, ఆటలతో పాటు యోగాను కూడా జీవితంలో ఒక భాగంగా అలవాటు చేసుకోవాలని కోరారు. అనంతరం యోగ శిక్షకులు షణ్ముఖ శివచంద్ర (హైద్రాబాద్) ప్రాచీన యోగా వివరాలు, నిత్య జీవితంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, ఆహారపు అలవాట్లను, ఉద్యోగులకు వివరించి, తప్పక పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం జి లలిత ప్రసాద్, ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, జీవీటీసీ మేనేజర్ టీ శ్రీధర్, జీవీటీసీ శిక్షకులు అశోక్, డివైపిఎం ఆసిఫ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, సీనియర్ సెక్యూరిటీ అధికారి రవి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**లక్షెట్టిపేట్ నవంబర్ 11, సూర్య మేజర్ న్యూస్:**

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం మోదెల, ఇటిక్యాల, గంపలపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు



ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లాలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 150, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 97, డి. సి. ఎం. ఎస్. ఆధ్వర్యంలో 63, మెప్మా ఆధ్వర్యంలో 7 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యాలను వేరువేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యం కోసం త్రాగునీరు, నీడ వసతి కల్పించడంతో పాటు గోనె సంచులు, తేమ యంత్రాలు, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, టార్పాలిన్ కవర్లు ఇతర సౌకర్యాలు సమకూర్చడంతో పాటు ధాన్యం విక్రయించిన రైతులకు త్వరగా చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ధాన్యం అక్రమ రవాణా జరగకుండా చెక్ పోస్టుల వద్ద చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపిక

**మందమర్రి, నవంబర్ 11, సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గల హెవెన్ ఆఫ్ హోప్ హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ కార్లిన్ విగ్, ఔట్రీచ్ మ్యాప్ డైరెక్టర్ పాల్ విగ్ లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలుర విభాగం నుండి అండర్ 17 ఇయర్స్ సాహస నోహ విగ్, మహేష్, గిరిధర్, రంజిత్ లు అలాగే బాలికల విభాగం నుండి రిషిత, అలక్షిత, రత్నకుమారి, వైష్ణవి రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ నెల 14 నుండి 16 తారీకు వరకు నల్గొండ జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీల్లో వీరు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమలోని నైపుణ్యాన్ని ప్రదర్శించేలా విద్యార్థులకు మెలకువలు నేర్పుతూ, క్రీడల్లో రాణించడానికి కారణమైన పీఈటీ గాలి పెల్లి సురేందర్ ను ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.



# త్వరలో గనుల వేలంలో 10 బొగ్గు బ్లాక్ ల సాధనకు ప్రయత్నాలు



▶ సింగరేణిని 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి స్థాయికి పెంచుదాం ▶ కార్మికుల సమస్యల పరిష్కారానికి అన్నివేళలా సంసిద్ధం ▶ మెడికల్ అటెండెన్స్ నిబంధనలు సరళతరం చేస్తాం ▶ సకాలంలో పదోన్నతులకు చర్యలు తీసుకుంటాం ▶ ఉద్యోగులు, అధికారులపై విచారణలు కాలపరిమితిలో పూర్తి ▶ అధికారైన, కార్మికుడైన 8 గంటలు కచ్చితంగా పనిచేయాలి ▶ ప్రమాద రహిత సింగరేణి ధ్యేయంగా పనిచేయాలి ▶ కార్మిక సంఘాల సహకారం ఎంతో అవసరం ▶ 38వ సంయుక్త సంప్రదింపుల కమిటీ సమావేశంలో సీఎండీ ఎన్ బలరామ్

**మందమర్రి, నవంబరు 11, సూర్య మేజర్ న్యూస్.**

గతానికి భిన్నంగా ఈసారి గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక, అధికార సంఘాలతో జరిగిన నిర్మాణాత్మక సమావేశాలు ప్రశాంతంగా , నిర్మాణాత్మక సూచనలతో, సలహాలతో హుందాగా జరిగాయని, కార్మిక సంఘాలు సూచించిన అన్ని సమస్యల పైన కూలంకషంగా చర్చించి సానుకూలంగా నిర్ణయాలు తీసుకుంటామని సీఎండీ ఎన్ బలరామ్ పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో మంగళవారం గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలు, అధికారుల సంఘం ప్రతినిధులతో 38వ సంయుక్త సంప్రదింపుల కమిటీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. కార్మిక సంఘాలు సూచించిన విధంగా మెడికల్ అటెండెన్స్ నిబంధనలను సరళతరం చేస్తామని, కార్మికులకు, అధికారులకు రావాల్సిన పదోన్నతుల్లో ఎటువంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఒకవేళ ఉద్యోగులకు, అధికారులకు ఛార్జ్‌షీట్లు జారీ అయిన పక్షంలో నిర్ణీత వ్యవధిలో వాటిపై విచారణను పూర్తి చేసేలా చూస్తామన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్, ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్, అధికారుల సంఘం అధ్యక్షులు లక్ష్మీపతి గౌడ్ లు సూచించిన అనేక సమస్యలపై, సూచనలపై సీఎండీ ఎన్ బలరామ్ సానుకూలంగా స్పందించారు. సంస్థ ప్రగతి పైన భవిష్యత్తు ప్రణాళికలను ఎంతో ఉద్వేగంగా వివరించారు. గతంలో బొగ్గు బ్లాకుల వేలం పాటలో పాల్గొనకపోవడం వల్ల కొత్త బ్లాకులను చేపట్టలేకపోయామని, త్వరలో జరగనున్న సుమారు 100కు పైగా బొగ్గు బ్లాకుల వేలం పాటలో పాల్గొని లాభసాటిగా ఉండే కనీసం 10 బొగ్గు బ్లాకులను కచ్చితంగా సాధిస్తామన్న నమ్మకం ఉందన్నారు. ఈ విధంగా సింగరేణి సంస్థను 100 మిలియన్ టన్నుల ఉత్పత్తి సంస్థగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని, ఇందుకు కార్మిక సంఘాలు పూర్తి సహకారం అందించాలన్నారు. ముఖ్యంగా పని సంస్కృతి మెరుగుపడాలని పునరుద్ఘాటించారు. అధికారులు గానీ కార్మికులు గానీ షిఫ్ట్ లోని ఎనిమిది గంటల సమయాన్ని పూర్తిగా సద్వినియోగం చేస్తేనే సంస్థకు మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు. ప్రమాదాలు జరిగినప్పుడే రక్షణపై చర్చించడం కాదు.. నిరంతరం రక్షణ నియమాలు పాటిస్తూ పనిచేయాలన్నారు. గత ఏడాది కాలంగా రక్షణ పెంపుదలకు తీసుకున్న చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయన్నారు. సింగరేణిని శూన్య ప్రమాద కంపెనీగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. బొగ్గు మార్కెట్లో నిలబడటానికి, వినియోగదారులను మనతో ఉంచుకోవడానికి ఇటీవలనే బొగ్గు ధరను దాదాపు వెయ్యి రూపాయల వరకు తగ్గించడం జరిగిందని, నాణ్యత పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. కార్మిక సంఘాలు ఈ అంశాలపై కూడా దృష్టి సారించి తమ వంతుగా సహకరించాలని, కార్మికుల్ని చైతన్య పరచాలని ఆయన పిలుపునిచ్చారు. కేవలం బొగ్గు ఆధారిత కంపెనీగా మాత్రమే కాకుండా బహుళ వ్యాపార విస్తరణ చర్యలను సింగరేణి చేపడుతుందని ఆయన వివరించారు. ముఖ్యంగా కీలక ఖనిజాలకు రానున్న కాలంలో మంచి డిమాండ్ ఉండబోతుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని కీలక ఖనిజ అన్వేషణ, ఉత్పత్తి కోసం ప్రముఖ జాతీయస్థాయి పరిశోధన సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నట్లు వివరించారు.

### అంతర్జాతీయంగా ఐదు దేశాలకు సింగరేణి...

దేశంలోని 10 రాష్ట్రాల్లో సింగరేణి కార్యకలాపాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు సీఎండీ ఎన్ బలరామ్ వివరించారు. అలాగే చిలీ, బ్రెజిల్, అర్జెంటీనా, ఆస్ట్రేలియా వంటి ఐదు దేశాల్లో కీలక ఖనిజ రంగంలో పనిచేయడానికి ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఇప్పటికే కార్బన్ డ యాక్సైడ్ నుండి మిథనాల్ తయారీ విజయవంతమైందని తెలిపారు. అలాగే గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి రంగాల్లో కూడా అడుగుపెట్టనున్నామని , 500 మెగావాట్ల పంప్డ స్టోరేజ్ ప్లాంటు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఒడిశాలో 2400 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ ఏర్పాటుతో థర్మల్ విద్యుత్ ద్వారా ఏటా గణనీయమైన లాభాలు వచ్చే అవకాశం ఉందని వివరించారు. సింగరేణి సంస్థ అమలు జరిపిన రూ.1.25 కోట్ల ప్రమాద బీమా పథకం నేడు దేశానికి ఆదర్శంగా నిలవడమే కాకుండా అన్ని సంస్థల్లోనూ అమలు జరపాలని ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి ఆదేశాలు వచ్చాయని వెల్లడించారు. అధికారులకు సంబంధించిన పీఆర్పీ విషయంలోనూ త్వరలో సానుకూల నిర్ణయం రానుందని తెలిపారు. కార్యక్రమానికి ముందుగా డైరెక్టర్(పర్సనల్) గౌతమ్ పొట్రు స్వాగతోపన్యాసం చేయగా డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె వెంకటేశ్వర్లు, ఎం తిరుమలరావులు వివిధ అంశాలపై మాట్లాడారు. జీఎం(కో ఆర్డినేషన్) టి శ్రీనివాస్, జీఎం(పర్సనల్) ఐఆర్, పీఎం కవితా నాయుడు, కార్పోరేట్ జీఎంలు పాల్గొన్నారు.

---

నవంబర్ 15 తేదీన కామారెడ్డి లో జరిగే బీసీల ఆక్రోష


## సభ విజయవంతం చేద్దాం


- బీసీ రిజర్వేషన్ల పోరాట సమితి.

**నిర్మల్ ప్రతినిధి నవంబర్ 11, సూర్య మేజర్ న్యూస్.**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఈరోజు 42% రిజర్వేషన్ల పోరాట సమితి నాయకులు ఎన్నికల సమావేశం ఏర్పాటు చేసారు ఈ సమావేశంలో బీసీల ఆక్రోశ సభ పోస్టర్లను విడుదల చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ 60 శాతం జనాభా కలిగిన బీసీలకు మొదటి నుండి అన్యాయం జరుగుతుందని, కేవలం 10 శాతం మాత్రమే ఉన్న అగ్రకులాలు రాజ్యాధికారం దక్కించుకున్నాయని, బీసీలకు కచ్చితంగా 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరాలని తలపెట్టిన బీసీల ఆక్రోష సభ ఈనెల 15వ తేదీన కామారెడ్డిలో నిర్వహించనున్నట్లు ఈ సభకు జిల్లాలోని బీసీలు అందరూ జయప్రదం చేయాలని కోరారు.



---

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో'నేషనల్ ఎడ్యుకేషన్ డే"

**భైంసా టౌన్,నవంబర్ 11,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో నేషనల్ ఎడ్యుకేషన్ డే సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ కె.రఘునాథ్ మాట్లాడుతూ భారత దేశ తొలి విద్యామంత్రిగానూ,స్వాతంత్ర్య సమరయోధిగానూ దేశానికి అపార సేవలు అందించిన వ్యక్తి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు.అంతేకాక జాతి నేత బిర్సా ముండా జయంతినీ కూడా అంకితభావంతో నిర్వహించారు.ఈ సందర్భంగా బిర్సా ముండా బ్రిటిష్ కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించి చైతన్యవంతమైన పాత్ర పోషించారన్నారు.అలాగే ప్రముఖ కవి, సామాజిక కార్యకర్త అందెశ్రీ వర్ధంతి సందర్భంగా వీరిని స్మరించి శ్రద్ధాంజలి అర్పించారు.తెలుగు సాహిత్యం ఒక చైతన్య దీపికను కోల్పోయిందని వారు అటు తెలంగాణ ఉద్యమ సమయంలోను ఆ తరువాత సాహిత్య పరంగా సామాజిక సాంఘిక రాజకీయ చైతన్యవంతమైన పాత్ర పోషించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు ఆరె రాజు,డా.జాదవ్ ఓం ప్రకాష్,కళాశాల అధ్యాపకులు డా.భీమారావు,డా.పవన్‌కుమార్,యు.రవికుమార్,డా. శంకర్,డా.సంతోష్ కుమార్,డా.నహీదా,డా.కల్పన,మజర్,ఆర్షియా,వహీద్, ఇర్ఫాన్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,విద్యార్థులు,కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.




---

శిక్షణ నైపుణ్యాలతో ఆరోగ్య రంగ అభివృద్ధికి

## కృషి చేయాలి

- ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఇంచార్జ్ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్

**ఉట్నూర్, సూర్య మేజర్ న్యూస్ :**

శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలను ఆరోగ్య రంగా అభివృద్ధికి వినియోగించాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఇంచార్జ్ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అన్నారు. మంగళవారం ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ, కేర్ విద్యా అకాడమీ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అసిస్టెంట్ నర్స్ కోర్స్ సెంటర్ ు యూత్ ట్రైనింగ్ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ శిక్షణలో అందిస్తున్న అంశాలను ఏకాగ్రతతో నేర్చుకోవాలని, శిక్షణకు నిబద్ధతతో హాజరై నేర్చుకున్న అంశాలను వినియోగించి ఆరోగ్య రంగ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం వైద్యరంగంలో విశిష్టమైన మార్పులు తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం యువతకు శిక్షణ సామాగ్రిని అందజేశారు.ఈ కార్యక్రమంలో జాబ్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్, బి.నాగభూషణ్, శిక్షణ కేంద్రం సిబ్బంది, కేర్ విద్యా అకాడమీ ఆర్గనైజేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

